న్నాడు.

అతను రాసుకున్నాక చంద్రుడు అడిగాడు. "ఈ మధ్య మీ పాటల్లో మజ్జిగ కొంచెం పల్చబడ్డట్టు అనిపిస్తున్నది. మా మేనల్లుడొకడున్నాడు. వాడి నోట్లోంచి పొర పాటునకూడా ఒక్క మంచిమాట బయటికి రాదు. వాడు రోజా ఇంటికి రాగానే మా మామయ్య వాడి నోరు డెటాల్‌తో కడిగి కానీ ఇంట్లోకి రానియ్యడు. వాడి నోరు ఒక అశుద్ధ శబ్ద రత్నాకరం. వాడిని ఒకసారి మీ ఇంటికి పంపించమంటారా?"

రాయుడు నవ్వి "అక్కర్లేదు లెండి. ఆ మాత్రం నాకూ..." తరువాత ఏమనలో అర్థంకాక నాలిక కొరుక్కొని, కించిత్తు ముఖమాట పడి, ఇంకోసారి నవ్వి "అయినా పాటలు పూర్తయాక మీరే చూస్తారుగా!" అన్నాడు.

చెప్పినట్టుగానే రెండు రోజుల్లో ఎనిమిది పాటలూ రాసి తీసుకొచ్చాడు రాయుడు. వాటిల్లో తెలుగు సినిమా సాహిత్యంలో ఏనాడూ కనీవినీ ఎరుగని పదాలు గుప్పించాడు. ఆ పాటల్లోని సాహిత్యానికి చాల సంతోషించి, వాటిల్లో ఊపులూ నిట్టూర్పులూ, కావలసిన దానికన్నా కొంచెం ఎక్కువగానే దట్టించి రికార్డు చేయించాడు దర్శకుడు ఇంద్రుడు. సంసారపక్షంగా పాటలు పాడే తెలుగు గాయకులా పాటల్లోని మాటలు వాళ్ళనోటితో అనలేక పోవటంతో, తెలుగు సరిగ్గా రాని హిందీ ఆవిడ చేతా, తెలుగు అసలేమాత్రం రాని మలయాళీ ఆయన చేతా పాడించాడు నిర్మాత చంద్రుడు. అలాగే మాటలు కూడా. సినిమా తీయటం అయిపోయాక, ఆ మాటలు రికార్డు చేసిన మైక్ అనే అరవాయన తన మైకులన్నీ అమ్మేసుకుని మధురైలో మల్లెపూల వ్యాపారం పెట్టుకుందామని వెళ్ళి, అది కుదరక, నల్లమలై అడవుల్లో అయితే క్షేమంగా వుండొచ్చని, వీరప్పన్ దగ్గర శిష్యుడిగా చేరాడు.

సినిమా తీయటం పూర్తవగానే, సెన్సారపక్షంగా ఆ పాటలు మాటలు విని, మూతి మీద వేళ్ళేసుకున్న సెన్సారా(ఫీ)సురుల వేళ్ళకు ఉంగారాలు తొడిగేసి, వాళ్ళ మూతులు మూటలతో కడిగేసి, గప్‌చిప్‌గా ఆ సినిమాని విడుదలచేసేశారు ఇంద్రుడూ, చంద్రుడూ.

"తెలుగు సినిమాల్లో అన్నీ బూతులే బాబూ. హిందీ సినిమాలే నయం "కార్లో ఇంటికి వెడుతూ, టేప్ రికార్డర్లో చోళీ కే పీఛే క్యా హై అనే అర్థం కాని పాట వింటూ అన్నాడు సన్యాసిరావ్, కొండల్రావ్‌తో.

"ప్రేక్షకులంటే వట్టి వెధవాయలనుకుంటున్నారు బూతు సినిమాలు తీసే ఈ సంస్కారంలేని వెధవమ్మొప్పావు వెధవలు" కోపంగా అన్నాడు గోపాలం, తన కష్టార్జితం ఇరవైరూపాయలు అలాటి సం.వె.వె. ల జేబుల్లోకి వెళ్ళినందుకు ఒట్టి బాధ కాదు,

ల్లో పాటలు రాసే వాళ్ళు మరి చేయి జార లేదు కదా......" అన్నది తెలుగింటి ఆడ బడుచు గృహలక్ష్మి.

"చేయి జారటమేమిటి?" అడిగాడు రాయుడు.

నవ్వాడు పాండురంగం. "అదే కాలు జారి వ్యభిచారంలోకి దిగినట్టే... చేయి జారి బూతు పాటల్లోకి దిగజారిపోవటం..." అన్నాడు.

"అదెలాగవుతుంది. బూతు అన్నది ఆ రోజా వున్నది. ఈ రోజా వున్నది. ఇక్కడా వుంది... అక్కడా వుంది. మిగతా దేశాల్లోనూ వుంది.."

"అవును. వ్యభిచారంకూడా ఆ రోజావుంది. ఈరోజా వుంది. ఇక్కడా వుంది. అక్కడా వుంది. మిగతా దేశాల్లోనూ వుంది. కానీ....." ఆ వాక్యం పూర్తిచేయకుండా ఆపాడు పాండురంగం.

"అయితే..." అడిగాడు రాయుడు, ముందు సీట్లో అమ్మ ఒళ్ళో పడుకుని అమాయకంగా నిద్ర పోతున్న పసిపిల్లవాడ్ని చూస్తూ.

"మీరు చెప్పదలుచుకున్నది నాకు అర్థమయింది. అమెరికాలాటి విదేశాల్లో కేవలం అలాటివి కావాలనుకునే వాళ్ళ కోసమని నీలం సినిమాలు, పోర్నోగ్రఫీ, బూతు పాటలూ వున్నాయి. అవి అందరికీ, ముఖ్యంగా పిల్లలకి అందుబాటులో వుండవు. అది చట్టరీత్యానేరం. కానీ మీరు కుటుంబసమేతంగా వెళ్ళే సినిమాల్లో బొడ్డు సుందరి బొడ్డునీ, చెమ్కీలనీ సినిమాస్కోపులో చూపిస్తున్నారు. అసభ్యమైన పాటలతో, అశుద్ధమైన డైలాగులతో సినిమాలని ముక్కుమూసుకునేలా తీస్తున్నారు" అన్నాడు సాంబమూర్తి, తన సాహిత్య సదస్సు నిర్వాహకుడి హోదా కాసేపు పక్కన పెట్టి.

"వ్యభిచారం వున్నంత మాత్రాన, వ్యభిచారంలోకి దిగవలసిన అవసరం లేదు. వేరే చాలా రకాలుగా బతకవచ్చు. అలాగే రచయితగా వుండాలంటే బూతు పాటలే రాయక్కర్లేదు. కనుక మీరు చెప్పిన కారణం సరయింది కాదు. వేరే కారణం వుందని నా నమ్మకం. అదేమిటో తెలుసుకోవాలని వుంది.." అన్నది వరలక్ష్మి.

రాయుడు నవ్వాడు. "నిజం చెప్పమంటారా. గుర్రాన్ని చెరువు దగ్గరకి బల వంతాన తీసుకు వెళ్ళచ్చు కానీ, దానికి ఇష్టం లేనప్పుడు నీళ్ళు తాగించటంకష్టం అని ఇంగ్లీషులో ఒక సామెత వుంది. నాకు అలాటి పాటలు రాయటం ఇష్టం కనుక రాస్తున్నాను" అన్నాడు.

రెండో వరసలో కూర్చున్న ఒకాయన చేయి పైకెత్తి "నేను సైకాలజీ ప్రొఫెసర్ శంకర్రావ్‌ని. ఈవిషయంలో ఒకమాట అడుగుదామనుకుంటున్నాను. మీకు అలాటివి రాయటం ఇష్టం కనుక అవి రాస్తున్నారని అంటున్నారు. అంటే మీలో నిద్రాణమైవున్న

